# "చీకటి చిక్కబడింది!"

—అలపర్తి రామకృష్ణ

"బాబో! నాగాని ఉత్తరం ముక్క వొచ్చిందా!"—వణుకుతున్న కంఠంతో అడిగేడు నాగయ్య.

ఉత్తరాల సార్టింగ్‌లో మునిగిపోయిన పోస్టుమాన్ అలీఖాన్ తలెత్తి చూశాడు.

ఎదురుగా ముగ్గుబుట్ట లాంటి తలతో, ముడతలు బడ్డ శరీరంతో కుడి చేతిలో వున్న కర్రమీదకు వాలిపోయి తన వైపే ఆతృతతో చూస్తున్న నాగయ్య కన్పించేడు.

అలీఖాన్‌కు నాగయ్యను చూడగానే జాలివేసింది. ఆ జాలి అరక్షణంలో కోపంగా మారింది.

"నీకు ఉత్తరం వస్తే మేము కొరుక్కుతింటామా! నీ యింటికొచ్చి యివ్వమూ! ఆ వయస్సులో కూడ రోజూ యింత దూరం నడిచి రావడం ఏందుకూ! వూళ్ళో ఎవడికి లేని అదుర్దా నీకే వచ్చిపడింది. తెల్లవారితే చాలు ఇక్కడ తయారవుతావ్!"—ఖాన్ విసుక్కున్నాడు.

"ఖాన్ బాబో! విసుక్కోకు బాబు! రేపట్నుంచి నాను రానులే! వచ్చే ఓపిక కూడ లేదుగాని, ఒకమాట యినుకో. మా లచిమి యియ్యాల గాకపోతే రేపు ఉత్తరం ముక్క రాత్తది.... అప్పటికి నాను బతుకుతానో, లేదో! ఓ మాట సెప్పాలి.... కూత్తంత బయటికిరా!"—ఖాన్‌ను బయటకు పిలిచాడు నాగయ్య.

విసుక్కుంటూనే చేస్తున్న పనిని వొదిలేసి బయటకు వచ్చేడు అలీఖాన్.

నీరుకావి పంచె మడతల్లోనుంచి ఐదు రూపాయల కాగితం బయటకు తీసేడు నాగయ్య.

"నాకో సాయం సెయ్యాల నువ్వు! మా అమ్మి ఉత్తరం ముక్క తప్పకుండా రాత్తది.... నాను ఎక్కువ రోజులు బతికేట్టుగా కనబడ్డంలేదు.... కానీ మా లచిమి ఉత్తరం నాకు చేరాల.... నాను గాని సచ్చిపోతే నా సమాది మీద మా యమ్మి ఉత్తరం ముక్క వుంచి పున్నెం కట్టుకో!.... యిక యింటికాడే వుంటా! ఈ దాయల కొత్తె నీ మీద ఒట్టు!"

నాగయ్య మాటలకు ఖాన్ చలించి

పోయేడు. అతవి కను కొలకులలో నీళ్ళు ఏలివాయి

ఐదు రూపాయల నోటు తిరిగి యిచ్చేయ్యబోయాడు. నాగయ్య తీసుకో లేదు.

పదపలేక నడుస్తూపోతున్న నాగయ్య వైపు చూస్తూ వుండి పోయేడు.

o o o

పందొమ్మిదవ శతాబ్దానికిఎనభయ్యేళ్ళ వయస్సప్పుడు నాగయ్య పుట్టాడు. ఇరవయ్యో శతాబ్దానికి దెబ్బయ్యేళు. వచ్చేసరికి నాగయ్య పండుటాకులా అయ్యాడు రేపో మాపో రాలిపోయే దశకు వచ్చేసేడు. కూతురు "లక్ష్మి" ధ్యాస తప్పితే మరో విషయం ఆలో చించే సితిలో లేడు.

నాగయ్య తన కూతురికి యుక్త వయస్సు రాగానే మంచి సంబంధం చూసేడు. ఆ సంబంధం నచ్చక, నచ్చిన వాడితో తండ్రికి చెప్పకుండా వెళ్ళిపోయింది "లక్ష్మి". మొదట్లో లక్ష్మి ప్రసక్తి గ్రామస్థు లెవరైనా తెస్తే "కస్సు" మనేవాడు. రోజులు గడు స్తున్న కొలది అతనిలో దిగులు ఎక్కు వైంది. వ్యవసాయం మానేశాడు. ఉన్న రెండెకరాలు కౌలుకి యిచ్చేసేడు. సంవత్సరాలు దొర్లిపోతున్నా లక్ష్మి జాడ తెలియకపోవటంతో మరీ పిచ్చి వాడయ్యాడు.

వూర్లో ఎవరు కన్పించినా లక్ష్మి గురించి గంటల కొద్ది చెబుతాడు. కొత్త వాళ్ళెవరన్నా కన్పిస్తే "లక్ష్మి మీకు కన్పించిందా బాబూ!" అని అడుగుతాడు. రోజూ వూరికి రెండు మైళ్ళ దూరంలో వున్న బస్తీలోని పోస్టాఫీసుకు వెళతాడు. కూతురు దగ్గరనుంచి ఉత్తరంముక్క వచ్చిందో లేదో కనుక్కొని యింటి ముఖం పడతాడు.

వూళ్ళో వాళ్ళంతా నాగయ్యని పిచ్చివాడి కింద జమ కట్టా .

కానీ నాగయ్య పిచ్చివాడు కాదు.

o o o

పోస్టాఫీసులో రెండు పాత క్యాలెం డర్లకు బదులు కొత్త క్యాలెండర్లు వుంచేడు అలీఖాన్.

మామూలు గానే ఉత్తరాలకు పోస్టా ఫీస్ బొల్లు పెట్టి - సార్టింగు చెయ్యడం మొదలుపెట్టాడు.

హఠాత్తుగా అతని ప్రేళ్ళు ఒక ఉత్త రాన్ని గట్టిగా పట్టుకున్నాయి. కళ్ళు పరీ క్షగా గుచ్చి గుచ్చి చూశాయి

"సందేహం లేదు.... బొంబాయినుంచి నాగయ్యకు వచ్చిన ఉత్తరమే! బహుశా కూతురే వ్రాసివుంటుంది!"

అలీఖానుకు ఎంతో సంతోషం కలి గింది. ఆ ఉత్తరం తనకు వచ్చినట్లుగా ఫీలయ్యాడు. ఆ ఉత్తరాన్ని భద్రంగా తన పోస్టు బ్యాగ్‌లో పెట్టుకున్నాడు.

o o o

సూర్యుడు పడమటి కొండల చాటుకి చేరుకొంటున్నాడు దొంగలాగా. చీకటి దొరలా నాలుగువైపులా వ్యాపిస్తున్నది.

పశువులను యిళ్ళకు తోలుకువెళ్తున్న

బాత్తాళ్ళ కేకలు, పొలాలమీద నుంచి వీచేగాలి చేస్తున్న సవ్వడి, రచ్చబండ దగ్గర రైతుల ముచ్చట్లు వినిపిస్తున్నాయి నాగయ్యకు.

చలిగాలి వేస్తున్నా యింటిముందే కూర్చున్నాడు నాగయ్య. ఎదురుగా వేప చెట్టు మీద వున్న కాకి గూడు వైపే చూస్తూ కూర్చున్నాడు. రోజుకి ఏ వంద సార్లయినా ఆగూడువైపే చూస్తుంటాడు కాకి ఆహారం తెచ్చి పిల్లలకు పెడు తుంటే, తన కూతురుకు తను అన్నం ముద్దలు కలిపిపెట్టడం గుర్తుకు వచ్చేది. ఆరోజు ఎందుకనో తల్లికాకి వొక్కటే గూడుదగ్గర కన్పించింది. ఆ కాకి అరుస్తూ ఆ కొమ్మమీదనుంచి మరో కొమ్మకి అటూ ఇటూ తిరుగుతుంది.

ఆ పిల్లలకు రెక్కలు వచ్చి ఎగిరి పొయ్యాయేమో! ఒకవేళ దారి తప్పా యేమో!....తల్లిని వెతుక్కుంటూ ఆ పిల్లలు వచ్చేస్తే ఆ తల్లికాకికి ఎంత సంతోషమేస్తుంది?....

సైకిలుబెల్ విన్పించడంతో ఉలిక్కి పడ్డాడు నాగయ్య.

"నీకు ఉత్తరమొచ్చింది తాతా! మీ అమ్మాయి దగ్గరనుంచేననుకుంటా!"— అన్నాడు ఆలీఖాన్ ఉత్తరం అందిస్తూ.

నాగయ్య కళ్ళలో గూడు కట్టుకున్న వైరాశ్యం రెక్కలొచ్చినపక్షిలా రివ్వున ఎగిరిపోయింది. ఆశ్చర్యానికి అతీత మయిన అనుభూతితో కదిలిపోయేడు.

తన్మయత్వంతో ఆలీఖాన్ యిచ్చిన ఉత్తరాన్ని పిచ్చిగా పదే.పదే ముద్దు పెట్టుకున్నాడు.

"బాబూ! వుత్తరంకూడ చదివి పున్నెంకట్టుకో నాయనా! నాకు కూతురు రాసిన వుత్తరం సదువుకునే అదృష్టం కూడ నేదు!"

నాగయ్య బలవంతం చెయ్యడంతో పయికి పెద్దగా చదివేడు ఆలీఖాన్. ఆ ఉత్తరం నాగయ్యఅల్లుడు ఎవరిచేతో వ్రాయించినది.

"పూజ్యులైన

మామగారికి, మీ అల్లుడు శంకరం నమస్కరించి వ్రాయునది. ఇన్నాళ్ళూ మీ అమ్మాయిని మీకు కాకుండా చేసాను. మీకు తెలిస్తే మీ అమ్మా యిని తీసుకు వెళ్ళిపోతారనే భయంతో మాగురించి తెలియపర్చలేదు చెప్పులు కుట్టుకు బ్రతికే నన్ను దగ్గ రకు తీస్తారనే నమ్మకం లేకే ఆ పని చేసేను. ఆ దేవుడు నాకూడా అన్యా యం చేసేడు. విన్నరా! తి మీఅమ్మాయి టైపాయిడ్ జ్వరంతో చనిపోయింది. మీలాగే నేనూ ఒంటరివాడినయి

---

హోటల్లో;

"తినడానికి యింకచాలుగానీ, త్రాగ డానికేదయినా తీసుకురా" అన్నాడు. సర్వరుతో ఒక కస్టమర్.

"అయితే- యిడ్లీ తీసుకురమ్మం టారా సార్?

—మంత్రవాది మహేశ్వర్

# అసలు విషయం !

– కె. సత్యనారాయణ

థియేటర్ మెయిన్ గేట్ కు తగిలించబడిన "హౌస్‌ఫుల్" బోర్డును చూచిన మరుక్షణమే నాలో ఉత్సాహమంతా చల్లారిపోయింది.

"అహనా పెళ్ళంట" సినిమా చూచిన నా ఫ్రెండ్సు అంతా ఆ చిత్రంలో హీరో రాజేంద్రప్రసాద్ నటనను తెగ పొగిడేరు. అప్పటినుంచి నాలో "అహనా పెళ్ళంట" చిత్రం చూడాలనే కోరిక ఎక్కువయింది. ఇవాళ ఇంట్లో మారాం చేసి అన్నయ్యతో బయలుదేరి ఎంతో ఉత్సాహంగా ఉరకలు వేస్తూ థియేటర్ కి వచ్చాను. కాని ఏం లాభం? థియేటర్ నిండిపోయింది.

"ఊఁ" నీరసంగా నిట్టూర్చాడు మా అన్నయ్య.

"మనం ఇంకా కొంచెం ముందు రావలసిందన్నయ్యా" అన్నాను నొచ్చుకొంటూ

"పోనీలే శాంతీ, ఇంకొకసారి రావచ్చులే.... పద.... ఇంకే సినిమాకయినా పోదాం.... ఆలస్యం చేస్తే అదికూడా హౌస్‌ఫుల్ అవుతుంది." అన్నాడు అన్నయ్య రుమాలుతో ముఖం తుడుచుకొంటూ.

"అలాగే పదని" స్పృహగా అని ఇద్దరం వెనుకకు తిరిగి మూడు అడుగులు వేశాం.

---

పోయాను.

ఈ ఉత్తరం మీకు అందుతుందనే నమ్మకంతోనే వ్రాస్తున్నాను....

ఇంతే సంగతులు
మీ అల్లుడు
శంకరం

ఉత్తరం ముగించి నాగయ్యవైపు చూశాడు అలీఖాన్. కుప్పలా కూలిపోయాడు నాగయ్య అప్పటికే.

చీకటి తనడ్యూటి తాను చేసుకుంటు చిక్కబడుతూవుంది.

★